और जो कोई मनुष्य भोजन को उपस्थित हो, उसके आगे से भोजन के पदार्थ उठा लिये जावें और उसको वहाँ से दूर किया जावे, तो क्या वह सुख मानेगा ? ऐसे ही आजकल के समय में कोई गाय आदि पशु सरकारी जङ्गल में जाकर घास और पत्ता जोकि उन्हीं के भोजनार्थ हैं बिना महसूल दिये खावें वा खाने को जावें, तो बेचारे उन पशुओं और उनके स्वामियों की दुर्दशा होती है । जङ्गल में आग लग जावे तो कुछ चिन्ता नहीं, किन्तु वे पशु न खाने पावें । हम कहते हैं कि किसी अति क्षुधातुर राजा वा राजपुरुष के सामने आयो चावल आदि वा डबलरोटी आदि छीनकर न खाने देवें और उनकी दुर्दशा की जावे, तो इनको दुःख विदित न होगा क्या ? वैसा ही उन पशु-पक्षियों और उनके स्वामियों को न होता होगा ?

ध्यान देकर सुनिए कि जैसा दुःख सुख अपने को होता है, वैसा ही औरों को भी समझा कीजिए और यह भी ध्यान में रखिए कि वे पशु आदि और उनके स्वामी तथा खेती आदि कर्म करनेवाले प्रजा के पशु आदि और मनुष्यों के अधिक पुरुषार्थ ही से राजा का ऐश्वर्य अधिक बढ़ता और न्यून होने से नष्ट हो जाता है, इसीलिए राजा प्रजा से कर लेता है कि उनकी रक्षा यथावत् करे, न कि राजा और प्रजा के जो सुख के कारण गाय आदि पशु हैं उनका नाश किया जावे । इसलिए आज तक जो हुआ सो हुआ, आगे आँखें खोलकर सबके हानिकारक कर्मों को न कीजिए और न करने दीजिए । हाँ, हम लोगों का यही काम है कि आप लोगों को भलाई और बुराई के कामों को जता देवें और आप लोगों का यही काम है कि पक्षपात छोड़ सबकी रक्षा और बढ़ती करने में तत्पर रहें । सर्वशक्तिमान् जगदीश्वर हम और आपपर पूर्ण कृपा करें कि जिससे हम और आप लोग विश्व के हानिकारक कर्मों को छोड़ सर्वोपकारक कर्मों को करके सब लोग आनन्द में रहें । इन सब बातों को सुन मत डालना, किन्तु सुन रखना, इन अनाथ पशुओं के प्राणों को शीघ्र बचाना

हे महाराजाधिराज जगदीश्वर ! जो इनको कोई न बचावे तो आप इनकी रक्षा करने और हमसे कराने में शीघ्र उद्यत हूजिए ॥

इति समीक्षा-प्रकरणम् ।

हुआ दही 'उदश्वित' कहाता है ।

५. छाच या छच्छिका-जिस दही को मथकर मक्खन निकाल लिया गया हो और काफी पानी डाला गया हो, उसे 'छाछ या छच्छिका' कहते हैं ।

२५. गाय का गोबर और मूत्र मनुष्य के त्वचा रोगों के उपचार में विशेष उपयोगी है । गाय के गोबर का काम करनेवाले के हाथों में खुजली, दाद और एग्ज़िमा-जैसे रोग कभी नहीं होते । गाय के गोबर में दुर्गन्ध तो होती ही नहीं, उससे लिपे स्थान पर कीटाणु, मक्खी, मच्छर आदि नहीं आते । वस्तुतः आयुर्वेद के ग्रन्थों में गाय के दूध आदि से होनेवाले रोगों का उपचार-सम्बन्धी जो ज्ञान बीजरूप में उपलब्ध है उसका विधिवत् विकास होने पर चिकित्सा की ऐसी विधियाँ निकल सकती हैं जिनका अभी तक मूल्यांकन नहीं हो पाया है ।

## लाख दुःखों की एक दवा-गोदूध का मट्ठा-छाछ

दही को मथकर मक्खन निकाला गया पौष्टिक पेय 'मट्ठा' कहलाता है । यह सभी के लिए प्रायः समानरूप से हितकारी होता है । इसका उपयोग गाँवों में अतिप्राचीन काल से होता आया है । आयुर्वेद के प्रवर्तक आचार्य धन्वन्तरि के अनुसार इसकी नौ किस्में होती हैं-मथित, गोरस, घोल, द्रव, विलोडित, श्वेत, दंडाहत, तक्र तथा छाछ ।

इनमें सर्वोत्तम मट्ठा गाय के दही से तैयार होता है जिसकी तासीर दही की कोटि पर निर्भर करती है । इसमें विद्यमान लैक्टिक नाम के जीवाणु के कारण शरीर में रोग-प्रतिरोधक क्षमता बढ़ती है, जिससे लोग स्वस्थ और दीर्घायु रहते हैं । बूरा (शक्कर) के साथ तो इसका सेवन उत्तम पाचक सिद्ध होता है। इसके नियमित उपयोग से आँखों की ज्योति, दाँतों की मजबूती आदि यथावत् रहती है, साथ ही यह अरुचि, पोलियो, मंदाग्नि, उलटी, वात, बवासीर, रक्तचाप, संग्रहणी, वायुगोला, अतिसार, प्रमेह, रक्तसंचार, कोढ़, पेट की गड़बड़ी, पेटदर्द, तिल्ली, प्लीहा, मोटापा, मूत्ररोग, प्यास इत्यादि में भी गुणकारी है ।

# వైకోం సత్యాగ్రహం

**అనుకున్నదొకటి. గాంధీగారి దయవల్ల అయింది వేరొకటి.**

**టి.కె.మాధవన్ చొరవతో, స్థానిక కాంగ్రెసు ప్రముఖుల సహకారంతో వైకోంలో ఏర్పాటైన అస్పృశ్యత కమిటీ తొలుత తలపెట్టింది విప్లవాత్మక కార్యక్రమమేమీ కాదు. గాంధీ తత్వానికి అభ్యంతకరమైన గుళ్లోకి బలవంతంగా చొరబడటం, రోడ్ల మీద ధర్నా చేయడయంలాంటి అంశాలు అందులో లేవు.**



బజారు నుంచి శివాలయం వైపు నాలుగువైపులా నాలుగు వీధులున్నాయి. ఒక్కోటీ సుమారుగా 150 గజాలు. నాటి మీద కుక్కలు, పందులు యథేచ్ఛగా తిరుగవచ్చు. మతం మారిన అవర్ణులకూ అడ్డులేదు. ఇంకా స్వధర్మాన్నే అంటిపెట్టుకుని, హిందువులుగా మిగిలిన కడగొట్టు కులాల వారు మాత్రం అక్కడ అడుగుపెట్టడం నిషిద్ధం. అంత్యజుల పౌరహక్కును గట్టి చేయటం కోసం, ఈ దుర్మార్గపు ఆంక్షను ఉల్లంఘించి, నాలుగు నిషిద్ధ వీధులగుండా అచ్చమైన గాంధేయ పద్ధతిలో తీసుకువెళ్లి, ఆలయ ముఖద్వారం వెలుపల వారి చేత ప్రార్థనలు చేయించాలని తొలి ఆలోచన. పదేళ్ల కింద దక్షిణాఫ్రికాలో సమ్మె కట్టిన రెండు వేల మంది ఇండెంటు కూలీలను నిషిద్ధ సరిహద్దుగుండా చరిత్రాత్మకమైన మార్చ్ చేయించిన గాంధీగారు ఇపుడు తమ చేతా అలాంటి అద్భుత పోరాటం చేయించగలరని నిర్వాహకుల ఆశ.

తప్పక పోరాడవలసిందే, కాంగ్రెసు అందులో పాలుపంచుకోవలసిందే అని చెప్పిన మహాత్ముడు తీరా అందరూ కలిసి ఆలోచించి, కార్యచరణ ప్రణాళిక వేశాక అది పనికిరాదన్నాడు. ఫలానా వారికి ప్రవేశం లేదు - అని అధికారులు బోర్డులు పెట్టాకు ఇక ఆ వీధులలోకి అవర్ణులు ఎలా వెళతారు? వెళితే చట్టాన్ని చేతుల్లోకి తీసుకునన్నట్టే. కాబట్టి నిషేధపు బోర్డులు పెట్టిన చోటే సత్యార్గహం జరగాలి. అదికూడా గుంపుగా కాదు. ముగ్గురికి మాత్రవే అనుమతి - అన్నాడు గాంధీజీ.

'చిత్తం' అన్నారు కార్యకర్తలు. ఆ ప్రకారమే ఒక ఇజవ కులస్థుడు, ఒక పులయ కులస్థుడు (ఇవి రెండూ పంచమ వర్ణాలు). ఒక నాయర్ కులస్థుడు - అలా రోజుకు ముగ్గురిని సత్యాగ్రహానికి ఎంపిక చేశారు. 1924 మార్చి 30 నుంచి మొదలుపెట్టి ఆ విధంగా ముగ్గురేసి సత్యాగ్రహులు నిషేధపు బోర్డులు పెట్టిన చేటికి వెళతారు. పోలీసులు మీదే కులమని వారిని అడుగుతారు. వీరు చెబుతారు. మీలో ఇద్దరికి అనుమతి లేదు. వెనక్కి పొమ్మంటారు పోలీసులు. ముగ్గురమూ కలిసే ముందుకు పోతామని వీరంటారు. పోలీసులు అరెస్టు చేస్తారు. మేజిస్ట్రేటు ఖైదు, జరిమానా విధిస్తాడు. జరిమానా కట్టం అని వీరంటారు. అయితే ఇంకాస్త శిక్ష ఎక్కువ వేస్తున్నామని మేజిస్ట్రేటు చెప్పి జైలుకు పంపిస్తాడు.

ఇలా రోజూ ముగ్గురు అరెస్టవుతూ పోయేసరికి కొన్నాళ్లకు వైకోం సత్యాగ్రహం పేరు దేశమంతటా మారు మోగింది. కనీస మానవ హక్కు కోసం అంత్యజులు సాగిస్తున్న పోరుకు అన్ని వర్గాల నుంచి, అన్ని ప్రాంతాల నుంచి సానుభూతి ఉప్పొంగింది. సత్యాగ్రహ స్థలానికి సమీపాన ఏర్పాటు చేసిన సత్యాగ్రహ శిబిరం ఎక్కడెక్కడి నుంచో వచ్చిన మద్ధతుదారులతో, స్థానిక దళిత, దళితేతర ప్రజానీకంతో కిక్కిరిసింది. అక్కడ చేరిన వారికి భోజన సదుపాయాలు ఉచితంగా చేసి పెడతామంటూ పంజాబీ అకాలీలు ముందుకొచ్చారు. దారుణ కుల వివక్షపై కడపటి కులాల వారి అపూర్వ ప్రతిఘటనకు అయ్యే ఖర్చులు భరించటానికి బర్మా, సింగపూర్, మలేసియా వంటి దేశాల్లోని భారతీయులు, ఇతర రాష్ట్రాలలోని క్రైస్తవులు, మహమ్మదీయులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. కేరళలో బహుళ సంఖ్యలో ఉన్న సిరియన్ క్రిస్టియన్ వర్గానికి చెందిన ప్రసిద్ధ గాంధీవాది, గాంధీగారికి అనుంగు శిష్యుడు, మహాత్ముడు జైలుకెళ్లిన కాలంలో **'యంగ్ ఇండియా'** పత్రిక సంపాదక బాధ్యత మోసిన జార్జి జోసెఫ్ పంచమ సోదరుల పక్షాన తాను కూడా సత్యాగ్రహం చేయడానికి సిద్ధపడ్డాడు. ఆ సంగతి గురువుగారికి చెబితే సంతోషిస్తారనుకుని రంగంలోకి దిగబోతూ ఉత్తరం రాశాడు.

గురువుగారు సంతోషించకపోగా మందలించారు. "అది హిందువులు చేయవలసిన పని. తమను తాము శుద్ధి చేసుకోవలసింది వాళ్లు. నువ్వు కావాలనుకుంటే నీ రాతల ద్వారా సానుభూతి తెలపవచ్చు. కాని ఉద్యమాన్ని నడపటం, సత్యాగ్రహం చేయటం నువ్వు చేయాల్సిన పని కాదు" అని 1924 ఏప్రిల్ 6న జోసెఫ్‌కు గాంధీజీ జాబు రాశారు. అది అతడికి ఆలస్యంగా చేరింది. అప్పటికే అతడు పోరాటంలోకి దిగాడు. మాధవన్, మిగతా నాయకులు అరెస్టు అయ్యాక వేరెవరూ లేకపోవటంతో తానే ఉద్యమ బాధ్యతను పైన వేసుకున్నాడు. ఒకరోజు తానూ అరెస్టు అయ్యాడు. ఆ వర్తమానం తెలియపరుస్తూ అక్కడి ఉద్యమం నడిపించటానికి మీ కుమారుడు దేవదాస్‌నో, మరొకరినో అర్జంటుగా పంపించమని గాంధీజీకి తంతి ఇచ్చాడు. పెద్దాయన పట్టించుకోలేదు.

కొన్నాళ్లు గడిచాయి. రోజూ సత్యాగ్రహాలూ, అరెస్టుల వార్తలతో దేశమంతా అట్టుడికింది. పోలీసులకు

చెడ్డపేరు వచ్చింది. అది గ్రహించి ప్రభుత్వం అరెస్టులు ఆపేసింది. బోర్డులు పెట్టిన చోటు దాకా ఎవరూ రాకుండా రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు పెట్టించింది. ఇక చేయగలిగినవి రెండే. బారికేడ్లను దాటి ముందుకైనా పోవాలి, లేదా అక్కడే కూచుని నిరాహారదీక్ష అయినా చేపట్టాలి.

"Kerala itself unable without outside help in leaders Men Money. Volunteers not arrested now but road physically blocked. No alternative but hunger strike. Do you approve this Wire advice" (నాయకులు, కార్యకర్తలు, ధన సహాయం బయటి నుంచి రాకుండా ఉద్యమం నడపటం కేరళ తరం కాదు. వలంటీర్లను అరెస్టు చేయడం లేదు. రోడ్డును మూసేశారు. నిరాహారదీక్ష వినా మార్గం లేదు. మీరు అమోదిస్తారా ? టెలిగ్రాం ద్వారా సలహా ఇవ్వండి') అంటూ సి.రాజగోపాలచారి ఏప్రిల్ 15న గాంధీజీకి తంతి ఇచ్చాడు.

మహాత్ముడు దేన్నీ ఒప్పుకోలేదు.

YOU SHOULD NOT FAST NOR BREAK NOR SCALE FENCE (మీరు నిరాహారదీక్ష చేయరాదు. కంచెను దాటరాదు. పగులగొట్టనూ కూడదు) అని స్థానిక నాయకుడు కె.ఎస్.సంబూద్రిపాద్‌కు ఏప్రిల్ 24న గాంధీజీ టెలిగ్రాం ఇచ్చాడు. ఏది చేస్తే ఫలితం బాగా ఉంటుంది అని కాక ఏది సరైనది అనే సత్యాగ్రహి ఆలోచించాలని కూడా అందులో పేర్కొన్నాడు. ఏది సరైనది ఏది కాదు అన్న దానికి **'యంగ్ ఇండియా'** 1-5-1924 తేదీ సంచికల్లో పెద్ద వివరణ ఇచ్చాడు. దాని సారాంశం ఏమిటంటే-

అస్పృశ్యత అనేది హిందువుల పాపం. దానికి వాళ్లే బాధలు పడాలి. వాళ్ళే తమను తాము శుద్ధి చేసుకోవాలి. బయటి వాళ్ల జోక్యం చేసుకుంటే వారి కళ్లు తెరచుకోవు. వారి తప్పు వారికి తెలిసి రాదు. ఏ సంస్కరణయినా లోపలి నుంచి వచ్చినప్పుడే శాశ్వతంగా నిలుస్తుంది.

హిందువులు కానివారు ఎంత మంచివారైనా ఈ వ్యవహారంలో తలదూర్చ కూడదు. హిందువులు కానివారి నుంచి దీని కోసం ఆర్థిక సహాయం తీసుకోకూడదు. హైందవేతరుల డబ్బుతో నేను హిందూ దేవాలయాన్ని నిర్మించకూడదు. అస్పృశ్యతను నిర్మూలించడం కూడా గుడి కట్టటమంత గొప్ప పనే. అలాగని కేరళకు వెలుపల ఉన్న హిందువుల నుంచి కూడా దీని నిమిత్తం ఎలాంటి ధన సహాయం స్వీకరించకూడదు. ఎందుకంటే - అలా తీసుకుంటే స్థానికంగా ఉన్న హిందువులు సంస్కరణకు సిద్ధంగా లేరని ఒప్పుకున్నట్టే అవుతుంది. సత్యాగ్రహు లకు స్థానిక హిందువుల సానుభూతి ఉంటే అవసరమైన డబ్బంతటినీ వారు స్థానికంగానే సమీకరించాలి. అది చేతకాకపోతే సత్యా గ్రహులు ఆకలితో మాడిపోవాలి. లేకపోతే వారు సంస్కరించదలచిన స్థానిక హిందువుల సానుభూతి వారికి దక్కదు. సత్యాగ్రహమనేది ప్రే ప్రక్రియ. బయటి వాళ్ల సహాయం చేస్తే అది చెడుతుంది. ఇలా చూసినప్పుడు సిక్కులు నిర్వహించతలపెట్టిన ఉచిత వంటశాల వైకోంలో భీతావహులైన హిందువులకు పెద్ద బెడద. దానివల్ల మడి, ఆచారం పాటించే హిందువులకు తమ మతానికి ముప్పు వచ్చిందన్న అభిప్రాయం కలుగుతుంది. ఎంతటి ఛాందసవాదికైనా అపోహ కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉద్యమ నిర్వాహకుల మీద ఉంది.

అధికారులు రోడ్లను బారికేడ్లతో మూసేస్తున్నారు. మరి మేము వాటిని దాటి వెళ్లాలా ? పగలగొట్టాలా ? రోడ్ల మీదికి వెళ్లనివ్వాలంటూ ఉపవాస దీక్ష చేయవచ్చా? అని నాకు టెలిగ్రాం వచ్చింది. కంచెలను చొచ్చుకు వెళితే మనం కోరుకున్నట్టు జైలుశిక్ష పడుతుంది. కాని అది పౌర ఉల్లంఘన కిందికి రాదు. అనాగరికమైన క్రిమినల్ చర్యే అవుతుంది.

అలాగే నిరాహారదీక్షా పనికిరాదు. అన్యాయంగా బాధలు పెట్టేవాడికి వ్యతిరేకంగా మీరు ఉపవాసం చేయలేరు. మనల్ని ప్రేమించేవాడి మీదనే దాని ప్రయోగించాలి. అతడి నుంచి హక్కులను గుంజుకోవటానికి కాదు. ఇప్పటిదాకా నన్ను ప్రేమించేవారి పైనే నేను ఉపవాసానికి కూచున్నాను. నన్ను శత్రువులా చూసే దయ్యర్‌ను సంస్కరించ డానికి నేనాపని చేయలేను. అర్థమైందను కుంటా.

**(*Collected Works of Mahatma Gandhi*,** Vol.27.P.P.321-323)

ఇది చదివిన వారికి అర్థం కాకపోగా అయోమయం ఎక్కువవవుతుంది.

వందల ఏళ్లుగా పాతుకుపోయిన దుష్ట సంప్రదాయానికి, సాంఘిక దురాచారానికి వ్యతిరేకంగా ఉద్యమించాలంటే మనుషులు, డబ్బు, సామగ్రి వగైరాల అవసరం ఎంతో ఉంటుంది. కటిక దారిద్ర్యం అనుభవించే అట్టడుగు కులాల వారికి వాటిని సొంతంగా సమకూర్చుకునే స్తోమత ఉండదు. వారి ఆర్తిని, అన్యాయానికి వ్యతిరేకంగా వారు చేవట్టిన పోరాటం తీవ్రతను, దాని ఉదాత్తతను అర్థం చేసుకున్న వారందరూ తలా ఒక చెయ్యి వేస్తే తప్ప ఉద్యమ రథం కదలదు. అన్యాయం చేసింది హిందువులు కాబట్టి, ఆ అన్యాయాన్ని ఎదిరించే పోరాటంలో బాధితుల పక్షాన నిలబడే యోగ్యత హిందువులు కాని వారికి ఉండదు అంటే అది బాధకుల నెత్తిన పాలుపోయటమే కాదా ? కనీసం హిందువులయిన బయటి వారి నుంచి కూడా సహాయం పొందడానికీ వీల్లేదంటే ఎలా ?

స్థానికంగా ఉన్నవారిలో అత్యధికులు సంప్రదాయవాదులు. అగ్రకులాలకు చెంది కూడా ఏ గాంధీ ప్రభావం వల్లో జాతీ యోద్యమం వైపు మళ్లి, అట్టడుగు వర్గాల పక్షాన నిలవాలన్న సద్భావం ఉన్నవాళ్ల సంఖ్య తక్కువ. వారి చేతిలోని వనరులూ తక్కువ. బయటి నుంచి సహాయమే తీసుకోకూడదు. అంతా లోపలివాళ్లే చూసుకోవాలి అంటే అయ్యే పనేనా ? పాపం చేసింది హిందువులు కనుక వాళ్లే దానికడిగేసుకోవాలి అని చెప్పి హైందవేతరుల ప్రమేయాన్ని కూడదంటే - వైకోంలోని ఛాందస హిందువులు తమంతట తాము మనసు మార్చుకుని పాపం కడిగేసుకుంటారా ? వారికి వ్యతిరేకంగా పళ్ల బిగువున పోరాడుతున్న దీనులు వారి దయా ధర్మం మీదే ఆధారపడి, ప్రేమ పూర్వకంగా వారి మనసును మార్చే శుభ ఘడియ కోసం నానాచావులు చస్తూ ఎదురు చూడాలా ?

బిహార్, గుజరాత్‌లలో అంతకు ముందు తాను మొదలెట్టిన సత్యాగ్రహాలను ఆ రాష్ట్రాలకు మాత్రమే పరిమితం చేయకుండా, బయటి వారినీ పాలుపంచుకోనిచ్చింది ఇదే మహాత్ముడు కదా ? తాను చేస్తే ఒప్పు అయింది కేరళలో తప్పు ఎలా అయింది ? అణగారిన అవర్ణులు చేస్తున్న పౌర హక్కుల పోరాటానికి చేయూత ఇవ్వాలని ఎక్కడో పంజాబ్ నుంచి స్వచ్ఛందంగా వచ్చి వైకోం బాధితులకు తమ ఖర్చుతో భోజన సదుపాయం కలిగించడాన్ని కూడా మహాపరాధంగా పరిగణించి ఉన్నపళాన

వెనక్కి పంపేయాల్సిన అవసరమేమొచ్చింది? వైకోం సత్యాగ్రహానికి తోడ్పడటానికి తిరువాన్కూరు సంస్థానవాసులు మాత్రమే అర్హులని మొదటి చెప్పిన మహాత్మాజీ, మహా అయితే మద్రాసు ప్రెసిడెన్సీ వారి వరకూ అందులో పాల్గొనవచ్చని తరవాత కాస్త సడలింపు ఇచ్చాడు. దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించిన మద్రాసు ప్రెసిడెన్సీ వారికి పనికొచ్చింది ఉత్తరాన ఉన్న పంజాబ్‌కు మాత్రం ఎందుకు నిషిద్ధమైంది ? సత్యాగ్రహానికి ఉత్తర, దక్షిణాల భౌగోళిక లెక్కలు ఉంటాయా ?

అదొక్కటే కాదు. మాధవన్ లాంటివాళ్లు తన దగ్గరికి వచ్చి సమస్యను వివరించి కాంగ్రెసు ప్రమేయాన్ని అర్థించినప్పుడు అది తప్పక కాంగ్రెసు చేపట్టదగిన కార్యక్రమమేనని ఒప్పుకున్న మహాత్ముడు ఆందోళన తీవ్రమయ్యాక గమ్మత్తుగా మాట మార్చాడు. సత్యాగ్రహాన్ని సాగిస్తున్న స్థానిక నాయకులందరూ జైలుపాలయ్యాక, నాయకత్వ శూన్యాన్ని పూరించడానికి బయటి నుంచి ఒక సమర్థుడిని ఎంపిక చేయాలని కేరళ కాంగ్రెసు వారు మొత్తుకుంటే గాంధీజీ ఆ పని ఎంతకీ చేయకుండా తాత్సారం చేశాడు. నాయకత్వమనేది స్థానికుల నుంచే ఉండాలని, వైకోంలో నడుస్తున్నది కాంగ్రెసు కార్యక్రమంగా పరిగణించకూడదని, జాతీయోద్యమం ఇలాంటి స్థానిక వివాదాల్లో పిక్చర్‌లోకి రాకూడదని సమయానికి తగ్గట్టు కొత్త వాదం అందుకున్నాడు. దానికో గొప్ప వివరణ కూడా ఇచ్చాడు.

కాంగ్రెసు లక్ష్యం బ్రిటిషు పాలనను అంతమొందించడానికట, తిరువాన్కూరు స్వతంత్ర సంస్థానం. బ్రిటిషు పరిపాలనలో లేదు కాబట్టి కాంగ్రెసు అక్కడ ఏమి జరిగినా కలగజేసుకోకూడదట. భలే ! ఎక్కడో దేశాంతరంలో ఉన్న కాన్‌స్టంటినోపిల్ కూడా కాంగ్రెసు సంస్థ కార్యక్షేత్రంలో ఏమీ లేదు కదా ? మరి అక్కడ కాలం చెల్లిన ఖలీఫా వ్యవస్థకు కృత్రిమంగా ప్రాణం పోసే తనకుమాలిన పనిని ఇదే మహాత్ముడు అదే కాంగ్రెసు సంస్థ మెదకు తగిలించి ఖిలాఫత్ లొల్లిని ఎందుకు లంకించుకున్నాడు ? ఖండాంతరంలోని టర్కీకంటే భారత దేశంలోనే ఉన్న కేరళ 'భారత జాతీయ' కాంగ్రెసుకు ఇంకా దగ్గర కాదా ?

# 'मनुष्य की उन्नति के सार्वभौमिक 10 स्वर्णिम सिद्धान्त व मान्यतायें'

–मनमोहन कुमार आर्य,

मनुष्य जीवन ईश्वर की जीवात्मा को अनमोल देन है। सभी मनुष्यों का कर्तव्य है कि वह इस संसार व प्राणीमात्र के बनाने व पालन करने वाले ईश्वर को जानें और साथ हि अपने कर्तव्य को जानकर उसका निर्वाह करें। हम आगामी पंक्तियों में इस विषय का उल्लेख करेंगे जिसको पूर्णतया जानकर व उनका पालन करने से मनुष्य जीवन की निश्चित रुप से चरम उन्नति व सफलता की प्राप्ति होती है। यह सभी नियम वेदों के मर्मज्ञ व साक्षात्कृतधर्मा महर्षि दयानन्द सरस्वती के बनाये हुए हैं जो स्वयं में अनूठे व अपूर्व हैं। **पहला नियम है कि 'सब सत्य विद्या और जो पदार्थ विद्या से जाने जाते हैं उनका आदि मूल परमेश्वर है।'** इस नियम में बताया गया है कि संसार में जितनी भी सत्य विद्यायें हैं उनका आदि मूल परमेश्वर है और इन सत्य विद्याओं से इतर जो सूर्य, चन्द्र, पृथिवी, पृथिवीस्थ सभी भोग्य पदार्थ और नक्षत्र आदि ब्रह्माण्ड के अंग आदि हैं, वह व उसके सभी पदार्थों का स्रष्टा, रचयिता वा आदि मूल परमेश्वर है। इस सत्य सिद्धान्त से इस मान्यता का खण्डन हो जाता है कि यह संसार बिना किसी ईश्वर के स्वमेव बना या या फिर सदा से है और सदा ऐसा ही रहेगा। यह सर्वमान्य है कि कोई भी बुद्धिपूर्वक रचना स्वतः वा स्वमेव कदापि न होती है न हो सकती है जिस प्रकार कि रसोई में रोटी बनाने का सभी सामान आटा, जल, तवा, परात, ईंधन, चकला, बेलन आदि उपस्थित हो तो भी, अनन्त काल बीतने पर भी, बिना कर्ता के रोटी स्वमेव नहीं बनती। इसी प्रकार यह सृष्टि भी बिना कर्ता=ईश्वर के नहीं बनती। इसका सृष्टि का कर्ता सर्वव्यापक, निराकार, सर्वज्ञ, सर्वशक्तिमान तथा आंखों से न दिखने वाली सत्ता ईश्वर है।

दूसरा स्वर्णिम नियम है कि **'ईश्वर सच्चिदानन्द स्वरुप, निराकार, सर्वशक्तिमान, न्यायकारी, दयालु, अजन्मा, निर्विकार, अनादि, अनुपम, सर्वाधार, सर्वेश्वर, सर्वव्यापक, सर्वान्तर्यामी, अजर, अमर, अभय, नित्य, पवित्र और सृष्टिकर्ता है। उसी की उपासना करनी योग्य है।'** यह नियम सब सत्य विद्याओं और सब पदार्थों के आदि मूल परमेश्वर के स्वरुप का यथार्थ स्वरुप प्रस्तुत करता है। सच्चिदानन्द शब्द का अर्थ कि ईश्वर सत्य है, चेतन है और आनन्द स्वरुप है अर्थात् यह तीनों गुण व लक्षण ईश्वर में हैं। इनके अतिरिक्त वह आकार रहित, अनन्त शक्तिशाली, सब प्राणियों के प्रति न्याय करने वाला, दया का सागर, जिसका कभी जन्म न हुआ न होगा और न वह जन्म व अवतार ले सकता है, जिसमें कभी किसी प्रकार का कोई विकार नहीं होता, जो अनादि है अर्थात् जिसका आरम्भ कभी नहीं हुआ व जो सदा से है, अनुपम है अर्थात् जिसके गुण, कर्म व स्वभाव सर्वश्रेष्ठ है और जिसके समान अन्य कोई सत्ता व जीवात्मा आदि नहीं हैं, सारे संसार व ब्रह्माण्ड का एकमात्र वही आधार है, सभी ऐश्वर्यों का स्वामी है, सारे ब्रह्माण्ड में सर्वत्र व्यापक है, ऐसा कोई स्थान नहीं है कि जहां वह ईश्वर उपस्थित न हो, वह सर्वान्तर्यामी अर्थात् घट–घट का वासी है, वह अजर है अर्थात् वह बाल्यावस्था, युवावस्था तथा वृद्धावस्था सहित ह्रास व उन्नति से

# పనికిమాలిన పరిష్కారం

**వైకోం కేరళలో చిన్న ఊరే అయినా అక్కడ జరిగిన చరిత్రాత్మక సత్యాగ్రహంలో గొప్పగొప్ప వాళ్లు పాలుపంచుకున్నారు.**

**తమిళులు 'పెరియార్' అని పిలుచుకున్న ఇ.వి. రామస్వామి నాయకర్ మదురైలో పర్యటిస్తుండగా వైకోం విశేషాల కబురు అందింది. వెంటనే అటు నుంచి అటే సపరివారంగా అక్కడికి తరలి వెళ్లి 1924 ఏప్రిల్ 14న సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయ్యాడు. తిరువాన్కూరు మహారాజుకు ఆయన మీద ఉన్న గౌరవం కొద్దీ నెల రోజుల జైలుశిక్ష మాత్రమే వేశారు.**

బయటికి వచ్చాక, తమరు మర్యాదగా మద్రాసుకు వెళ్లిపోతే బావుంటుందని అధికారులు సూచించారు. పెరియార్ వినలేదు. రెండోసారి నిషేధాజ్ఞలు ధిక్కరించిన నేరానికి ఆయనకు ఆరు నెలల కఠిన శిక్ష విధించి తిరువనంతపురం సెంట్రల్ జైలుకు తరలించారు. అనంతరం పెరియార్ భార్య నాగమ్మ రంగంలో దిగింది. జైలుకు వెళ్లిన జార్జి జోసెఫ్, టి.కె. మాధవన్, గోవిందన్ చమార్ వంటి ప్రముఖుల భార్యలను ఆమె కూడగట్టి, విస్తృతంగా తిరిగి మహిళలను సమీకరించింది. అంతా కలిసి ఇంటింటికీ తిరిగి గుప్పెడు బియ్యాన్ని, చిల్లర డబ్బులను శిబిర నిర్వహణ నిమిత్తం సేకరించారు. మే 20న నాగమ్మ అరెస్టు అయింది. అయినా ఆమె స్ఫూర్తితో మహిళా సత్యాగ్రహం ముందుకు సాగింది.

వైకోం వ్యవహారంలో పెరియార్ కలగజేసుకోవటం గాంధీగారికి నచ్చలేదు. బయటి వారు తలదూర్చరాదన్న మహాత్ముడి ఆంక్షను పెరియార్ లెక్కచేయలేదు. గాంధీవాదానికి తమిళనాడు కాంగ్రెసూ కట్టుబడలేదు. ఆ పోరాటంలో నిర్వహించిన పాత్రకు గుర్తింపుగా నాయకర్ ను 'వైకోం వీరర్' అని ప్రస్తుతిస్తూ 1925లో కాంచీపురం మహాసభలో రాష్ట్ర కాంగ్రెసు ఏకగ్రీవ తీర్మానం చేసింది.

అలాగే శ్రీనారాయణ గురు. రాజకీయాలు, ఆందోళనలు ఆయన తత్వానికి సరిపడవు. కాంగ్రెసు కార్యక్రమాల్లో ఆయన ఎన్నడూ పాలుపంచుకోలేదు. అయినా వైకోంలో కాంగ్రెసువారు మొదలెట్టిన సత్యాగ్రహాన్ని హిందూ సమాజాన్ని శుద్ధిచేసే కార్యంగా ఎంచి గురుస్వామి సంపూర్ణ సహకారం అందించాడు. వైకోం దగ్గరి తన వెల్లూరు మఠాన్ని ప్రధాన కార్యస్థానంగా సత్యాగ్రహులకు అందజేశాడు. తాను స్వయంగా వెయ్యి రూపాయల (ఆ రోజుల్లో అది పెద్ద మొత్తం) విరాళం ఇచ్చి, శివగిరిలో నిధి సేకరణకు హుండీ ఏర్పాటు చేయించాడు. సత్యాగ్రహం పని చూడటానికి ఇద్దరు ముఖ్య శిష్యులను వైకోం శిబిరానికి ప్రత్యేకంగా పంపించాడు.

ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న కాలంలో నారాయణగురు పడవ మీద వైకోం వెళ్లాడు. వేల మంది అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికి, పెద్ద ఊరేగింపుతో ఊళ్లోకి తీసుకువెళ్లారు. గురుజీ రెండు రోజులు ఆశ్రమంలో ఉండి ఏర్పాట్లన్నీ పర్యవేక్షించాడు. అస్పృశ్య కులానికి చెందిన కుర్రవాడు సామూహిక వంటశాలలో పని చేస్తుండటం చూసి, తన చిరకాల కృషి ఫలిస్తున్నందుకు సంతోషించాడు. సత్యాగ్రహ సాఫల్యాన్ని కోరుతూ వేలమంది చూస్తుండగా జీవితంలో మొదటిసారి బహిరంగ ప్రార్థన చేశాడు.

ఆ సమయాన ఎవరో భక్తుడు తమకు ఎదురవుతున్న సమస్యను గురుస్వామి ముందుకు ఉంచాడు. 'పోలీసులు అడ్డంగా కంచె వేసి మమ్మల్ని నిషిద్ధ రహదారి దాకా పోనివ్వటం లేదు; కంచె దగ్గర నిలబడితే అరెస్టు చేయటం లేదు; నీళ్లు కొట్టి, హింసించి, అవమానించి మా ఓరిమిని పరీక్ష చేస్తున్నారు. మేము ఇప్పుడు ఏమి చేయాలి' అని భక్తుడు అడిగితే నారాయణగురు ఇలా బదులు ఇచ్చాడు:

*'బాధలకు సిద్ధిపడాలి. త్యాగాలు చేయాలి. కాని అలాగని నీళ్లలో తడిసి ముద్ద అవుతూ ఆకలితో నకనకలాడవలసిన పనిలేదు. మీ దారిలో కంచె అడ్డమొస్తే దిక్కులు చూడకండి. ధైర్యంగా దూకి వెళ్లండి. ఆ రోడ్డు మీద నడవటంతోనే ఆగకండి - గుడిలోకి ప్రవేశించండి. ప్రతి గుడికి, ప్రతి రోజు, ప్రతి ఒక్కరూ వెళ్లండి. ప్రసాదం సిద్ధంగా ఉంటా తీసుకోండి. ఆలయంలో ఉచిత అన్నదానం జరిగేచోటికి వెళ్లి అందరి సరసన కూర్చోండి. నేను ఇలా చెప్పినట్టు అన్ని పత్రికల్లో వేయించండి. కాని ఎక్కడా దౌర్జన్యానికి దిగవద్దు. మీ మీద దౌర్జన్యం జరిగినా సరే బలప్రయోగం పనికిరాదు'*

నారాయణగురు చేయమన్నది అచ్చమైన సత్యాగ్రహం. ఆయన అన్నదానిలో అస్పష్టత లేదు. అనౌచిత్యం లేదు. శాంతి, అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాల్లో నమ్మకం ఉన్నవారెవరికీ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు. కాని ఆ సిద్ధాంతాలను కాచి వడబోసిన మహాత్ముడికి మాత్రం ఆ సద్గురువు మాటలు వెగటుగా తోచాయి. 'యంగ్ ఇండియా' 19-6-1924 సంచికలో ఆయన అన్నదాన్ని ఇలా ఖండించాడు:

His Holines Sree Narayana Guru, the spritual leader of the Tiyas... suggests that volunteers should advance along barricaded roads and scale the barricades. They should enter temples and sit with others to dine... Now the action proposed is not Satyagraha for scaling for scaling barricades is open violence. If you may scale the barricades, why not break open temple doors and even pierce through temple walls ? How are volunteers to pierce through a row of policemen except by using physical force ? They will have gained their point by something the reverse of Satyagraha. **[Collected Works of Mahatma Gandhi,** Vol.28,p.171]

*(మూసివేసిన రోడ్ల మీదికి బారికేడ్లను దూకి వెళ్లాలని 'తియ్యా'ల ఆధ్యాత్మిక గురువు శ్రీనారాయణ గురు వలంటీర్లకు సలహా ఇస్తున్నారు. దేవాలయంలోకి ప్రవేశించి, ఇతరులతోపాటు భోజన పంక్తిలో కూచోవాలనీ ఆయన చెబుతున్నా... ఆయన ప్రతిపాదిస్తున్నది సత్యాగ్రహం కాదు. ఎందుకంటే బారికేడ్లను దూకడమంటే బహిరంగ దౌర్జన్యమే. బారికేడ్లను మీరు దూకవచ్చునంటే, ఇక ఆలయం తలుపులను*

మాత్రం ఎందుకు పగలగొట్టకూడదు ? గుడి గోడలను చొప్పుకుని ఎందుకు వెళ్లకూడదు? బలం ఉపయోగించనిదే పోలీసుల బారును చీల్చుకుని వెళ్లటం ఎలా సాధ్యం ? దానివల్ల వారు అనుకున్నది సాధించవచ్చు. కాని సత్యాగ్రహానికి వ్యతిరేకరమైన పద్ధతి ద్వారా.)

'ఎక్కడా దౌర్జన్యానికి దిగవద్దు; మీ మీద దౌర్జన్యం జరిగినా సరే బలప్రయోగం పనికిరాదు' అని విస్పష్టంగా హెచ్చరించిన నారాయణ గురు హితబోధకు గాంధీగారు చేసింది బుద్ధిపూర్వకమైన వక్రీకరణ కాదా ? బారికేడ్లను దూకండి అంటే దూకే ప్రయత్నం చేయండి అనే తప్ప అడ్డుకున్నవారి నడ్డి విరిచి దౌర్జన్యంగా దూకెయ్యండి అని ప్రేరేపించినట్టు కాదు కదా ? అలా అయితే బారికేడ్ చేసిన రోడ్లకు ఇవతల సత్యాగ్రహం చేయాలని గాంధీజీ చెప్పడం కూడా దౌర్జన్యానికి పురికొల్పడమే కాదా ? హరిజనులకు ఆలయ ప్రవేశాన్ని గాంధీ కోరితే ఒప్పు; ఆలయంలోకి ప్రవేశించండి అని నారాయణగురు నిజంగానే ఉద్బోధిస్తే తప్పు అనుకోవాలా ?

అవర్ణులకు కావలసిన హక్కులను సవర్ణులు దయ తలచి ఇవ్వాల్సిందే తప్ప అవర్ణులు ఒక హక్కుగా అడిగి రాబట్టకూడదని గాంధీజీ సిద్ధాంతం. పాపం వారిని దయ చూడమని మహాత్ముడు బోధించిన మీదట అనేక వందల మంది సవర్ణులు వైకోం నుంచి ఊరేగింపుగా తిరువనంతపురం వెళ్లి పాతికవేల మంది సవర్ణుల సంతకాలతో అప్పటి రిజెంటు మహారాణి సేతు లక్ష్మీబాయికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. వైకోం గుడి గోడలకు చుట్టూ ఉన్న రోడ్ల మీద, రాష్ట్రంలో ఇతరత్రా ఉన్న అటువంటి రోడ్ల మీద కుల మతాలతో నిమిత్తం లేకుండా పౌరులందరినీ తిరగనివ్వాలని అందులో కోరారు. అది చాలా సున్నితమైన వ్యవహారం; దానిపై నిర్ణయం చట్టసభే చేయాలని మహారాణి అభిప్రాయపడింది. అన్ని కులాల, మతాల వారికీ ఆలయ వీధుల్లో ప్రవేశం కల్పించాలన్న తీర్మానం లెజిస్లేచరులో 1925 ఫిబ్రవరి 7న చర్చకు వచ్చింది. 21 మంది అనుకూలంగా, 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఒక్క ఓటు తేడాతో తీర్మానం వీగిపోయింది.

శాసనసభలో తీర్మానం ఓడిపోవటంతో సత్యాగ్రహులు డీలా పడ్డారు. ఛాందస వర్గాలకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. ఇందన్ తిరుత్తిళ్ నంబూద్రి అనే సంప్రదాయవాదుల నాయకుడు మనుషులను పెట్టి సత్యాగ్రహులను చితకబాదించాడు. పక్కనే ఉన్న పీకలలోతు జలాశయంలోకి వాళ్లను పడేయించాడు. నిమ్మ రసాయనాన్ని కళ్లలో చిమ్మించి చాలామందికి చూపు పోగొట్టించాడు. కళ్లెదుటే ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా పోలీసు చోద్యం చూస్తూ ఉండిపోయారు. ఈ అత్యాచారాలకు నిరసనగా సంస్థానమంతటా ఆందోళనలు లేచాయి. పెద్ద దేవాలయాలను ఆందోళనకారులు బహిష్కరించారు. వాటి రాబడి పడిపోయింది. దీనికి ప్రతిగా సువర్ణ మహాజనసభ పలుచోట్ల సత్యాగ్రహానికి వ్యతిరేకంగా సభలు పెట్టి జనాలను రెచ్చగొట్టింది. పోటాపోటీగా ఆందోళనలతో పరిస్థితి ఉద్రిక్తమైంది. ఆషామాషీ సత్యాగ్రహాలు పనికిరావు. తడాఖా చూపించాల్సిందేనన్న పౌరుషం సత్యాగ్రహుల్లో క్రమేణా అలుముకుంది. ఆలస్యం చేస్తే పరిస్థితి చేయి దాటిపోయేట్టు ఉన్నదని ఎంతోమంది గాంధీకి మొరపెట్టుకున్నారు.

వేడికోళ్లు ఫలించాయి. రాజగోపాలాచారి, అల్లాడి కృష్ణస్వామి, మహదేవ్ దేశాయి, కుమారుడు రామదాస్ గాంధి వెంటరాగా 1925 మలిర్చి 9న గాంధీజీ మోటారు బోటులో వైకోంలో అడుగుపెట్టాడు. అందంగా అలంకరించిన మర పడవలు ఎదురేగి మేళతాళాల మధ్య ఆయనను తోడ్కొని వచ్చాయి. అప్పట్లో వైకోం జనాభా ఐదువేలలోపు. మహాత్ముడిని దర్శించటానికి బాటకు ఇరువైపులా అభిమానులు రెండు మైళ్ల పొడవున గమికూడారని మరునాడు **మలయాళ మనోరమ** పత్రిక రాసింది. చుట్టుపట్ల గ్రామాల నుంచి భక్తులు విరగబడ్డారు. మనసు విరిగి, ప్లీడరు ప్రాక్టీసుకు మరలిపోయిన జార్జిజోసెఫ్ జాడ లేదు. అలాగే ఆలయ అధికారులు, వారి అనుయాయులు గాంధీజీని చూడటానికి పోలేదు. అంతగా కావాలనుకుంటే అతడే తమ దగ్గరికి రావాలని వారి పంతం.

ఊళ్లోకి వెళ్లగానే గాంధీగారు చేసిన మొదటి పని - గుడి పెద్దలకు వారిని కలవటానికి తాను వచ్చినట్టు కబురు చేయటం. ఆలయ ప్రాంగణంలో తమ నాయకుడు ఇందన్ తిరుత్తిళ్ సంబూద్రిగారి ఇంటి దగ్గరికి వచ్చి కనపడమని అటు నుంచి సెలవయింది. అక్కడికి అస్పృశ్యులకు అనుమతి లేదు. కాబట్టి అవర్ణులు ఆగిపోయారు. కొద్దిమంది ముఖ్య సహచరులతో గాంధీజీ బయలుదేరాడు.

ఎంత మహాత్ముడు అయినా గాంధీగారు వైశ్య కులస్థుడు. శ్రోత్రియుల లోగిలి లోపలికి వెళ్లేందుకు ఆయనకు యోగ్యత లేదు. కాబట్టి ఇంటి బయట వరండాలో భేటీ జరిగింది. గడప బయట గాంధీజీ; గడప లోపల అర్చకస్వాములు. తిరువాన్కూరు పోలీసుల స్టెనోగ్రాఫరు రాసుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. అక్కడ పూర్వాచార పరాయణుల ఛాందసత్వాన్ని నిలదీయవలసింది గాంధీ. కాని ఛాందసవర్గ నాయకుడే ఆయనను నిగ్గదీసి, ఇరుకున పెట్టాడు. మూడు గంటలపాటు సాగిన చరిత్రాత్మక సంభాషణ తాలూకు రికార్డులకు అర్కయివ్స్‌లో పరిశీలించిన Joseph Lelyveld ముఖ్యాంశాలను తన "Great Soul" గ్రంథంలో ఇలా ఉటంకించాడు.

ఇందన్ తిరుత్తిళ్ పట్టు వదవకుండా గాంధీని చేసిన క్రాస్ ఎగ్జామినేషన్ ఇలా సాగింది:

'హిందూ శాస్త్రాల దివ్యత్వాన్ని మహాత్మాజీ నమ్ముతారా ?' గాంధీగారి జవాబు: 'ఔను'

'మహాత్మాజీకి కర్మ సిద్ధాంతంలో నమ్మకం ఉందా?' 'ఉంది !' 'పునర్జన్మను నమ్ముతారా?' 'నమ్ముతాను'

'మరి పూర్వజన్మల్లో చేసిన పాపాలకు శిక్షగానే చండాలులకు ఈ గతి పట్టిందని ఒప్పుకోరా?'

'ఔననుకోండి. అలాగని అవర్ణులను శిక్షించే హక్కు అగ్రవర్ణాలకు ఎక్కడి నుంచి వచ్చింది ?'

'అది దైవ శాసనం' 'నిజం.. నిజం'

**[Great Soul, *Joseph, Lelyveld,* p.189]**

ఇదే పాయింటు మీద నిలదీసేసరికి గాంధి డిఫెన్సులో పడ్డాడు. పూర్వకర్మల వల్లే జన్మల్లో తేడాలుంటాయని, వెనకటి పాపాలకు శిక్షగానే చండాల జన్మ వచ్చిందని తానే అంగీకరించాక తక్కువ కులాల వారిని నీచంగా ఎలా చూస్తారన్న వాదనలో

పసపోయింది. తన మాటల ఉచ్చులో తానే ఇరుక్కున్నాక, దాని నుంచి బయటపడటానికి రిఫరెండం ద్వారా సవర్ణుల అభిప్రాయం తెలుసుకుని ఆ ప్రకారం చేద్దామని గాంధీ సూచించాడు. ఈ ప్రశ్నకు ఓటింగు ద్వారా తేల్చడానికి మేము ఒప్పుకోము అన్నాడు నంబూద్రి. గాంధీ కూచున్న ఆ స్థలాన్ని ఆయన తిరిగి వెళ్లాక నీళ్లతో కడిగి శుద్ధి చేయించాడు ఆ శ్రోత్రియుడు !

(అదే గ్రంథం, పే.191)

పూర్వజన్మలో చేసిన పాపాల వల్లే చండాల జన్మ వచ్చింది కనుక చండాలుల గాలి కోవెల పరిసరాలలో సోకడానికి నసేమిరా వీల్లేదని ఛాందసవర్గాలు పట్టుబట్టటంతో పరిష్కారం కుదరలేదు. వారి వాదాన్ని సూలంగా అంగీకరించాక, అస్పృశ్యులపై ఆంక్షను తప్పుపట్టేందుకు తెరువు తోచక గాంధీజీ వట్టి చేతులతో లేచి వచ్చాడు. సత్యాగ్రహం కొనసాగింది. అవర్ణులపై అఘాయిత్యాలూ చెలరేగాయి. ప్రతిష్టంభనను తొలగించమని తిరువాన్కూరు పోలీసు కమిషనరుగా ఉన్న పిట్ అనే తెల్లవాడిని గాంధీ అడిగాడు. అతగాడు కష్టపడి, ప్రభుత్వంతో మాట్లాడాడు.

ప్రభుత్వం నిషేధాజ్ఞలను ఎత్తివేయాలని, అందుకు బదులుగా గాంధీ సత్యాగ్రహాన్ని ఉపసంహరించాలని ఒప్పందం కుదిరింది. గుడికి ఉత్తర, దక్షిణ, పడమర దిక్కుల ఉన్న రోడ్లపై అన్ని కులాల, అన్ని మతాల వారిని అనుమతిస్తారు. కాని అసలైన తూర్పు వైపు ప్రధాన వీధిలో మాత్రం అస్పృశ్యులను ఇక ముందూ తిరగనివ్వరు. ఇంతకు ముందు క్రైస్తవ, మహమ్మదీయ మతస్థులను అనుమతించేవారు. ఇకపై వారికీ ప్రవేశం బంద్ !

అంటే - పరిష్కారం కుదరడానికి ముందు కంటే కుదిరిన తరవాత ఆంక్షలు ఎక్కువయ్యాయి. తూర్పు గోపురం వైపు అతి ప్రధానమైన కోవెల వీధికి మూడు వైపులా గేట్లు బిగించి, సవర్ణులకు మాత్రమే అందులో ప్రవేశం కల్పించటంవల్ల దళితులతో బాటు అన్య మతాల వారికీ అన్యాయం జరిగింది. వనికివూలిన పరిష్కారం కుదరగానే ఆందోళనను అపేయమని సత్యాగ్రహ ఆశ్రమ కార్యదర్శిని అక్టోబరు 8న మహాత్ముడు ఆజ్ఞాపించాడు.

అస్పృశ్యత కథ కంచికి-గాంధీ ఇంటికి!

सर्वथा रहित है, मरने व नष्ट न होने वाला अविनाशी है, वह किसी से डरता नहीं है अपितु उसके न्याय से बुरे काम वा पाप करने वाले मनुष्य एवं अन्य प्राणी डरते हैं, नित्य अर्थात वह ईश्वर सदा से है और सदा रहेगा, उसका कभी अभाव नहीं होगा, वह पवित्र और पवित्रतम है और इस सारे ब्रह्माण्ड को उसी ने बनाया है। यह भी जानने योग्य है कि ईश्वर जीवात्माओं के पूर्व कल्प में किये गये पाप–पुण्यों वा प्रारब्ध का सुख व दुःख रुपी भोग कराने के लिए इस सषष्टि की रचना कर इसे धारण करता है। जीवात्मा व सभी मनुष्यों का कर्तव्य है कि वह ईश्वर के उपकारों के प्रति कष्तज्ञता व्यक्त करने के लिए उसकी स्तुति, प्रार्थना व उपासना करें। संसार में स्तुति–प्रार्थना व उपासना करने योग्य वही एकमात्र ईश्वर है क्योंकि वह अनादि काल से अनन्त काल तक हमारे साथ सखा व मित्र की तरह रहने वाला हमारा कल्याण करने वाला, बन्धु, माता, पिता, रक्षक, पालक व जन्म–मष्त्यु–मोक्ष सहित सुख एवं आनन्द प्रदान देने वाला है। जो व्यक्ति ईश्वर की योग विध‍ि ा से स्तुति–प्रार्थना–उपासना नहीं करता है वह कष्तघ्न, महामूर्ख व पापी होता है व जन्म–जन्मान्तरों में दुःख भोगता है।

मनुष्य उन्नति का तीसरा स्वर्णिम नियम है कि **'वेद सब सत्य विद्याओं का पुस्तक है। वेद का पढ़ना–पढ़ाना और सुनना–सुनाना सब श्रेष्ठ मनुष्यों, जिन्हें संस्कष्त में आर्य कहते हैं, का परम धर्म है।'** वेदों के यथार्थ स्वरूप का अध्ययन करने पर इस तथ्य व रहस्य का ज्ञान होता है कि वेद सभी सत्य विद्याओं का पुस्तक व ग्रन्थ है। यह ग्रन्थ सषष्टि की आदि में अस्तित्व में आया। अनुसंधान करने पर ज्ञात होता है कि यह किसी मनुष्य की रचना नहीं है अपितु यह सांसारिक मनुष्य की सभी साहित्यिक व अन्य ग्रन्थों का आधार है। मनुष्य की बुद्धि को ज्ञान की आवश्यकता होती है। सषष्टि के आरम्भ में पहली पीढ़ी के अमैथुनी सषष्टि में उत्पन्न मनुष्यों को ज्ञान देने वाले माता–पिता व आचार्य तो होते नहीं हैं। अतः मनुष्य को ज्ञान मिलना असम्भव होता है। न वह बोल सकता है और प्रकषति में होने वाली ध्वनियों को वह समझ सकता है। ईश्वर सर्व विद्याओं का आध‍ ार व मूल स्रोत है। वह सर्वव्यापक व सर्वान्र्यामी है। उसका सषष्टि बनाने व प्राणी मात्र को उत्पन्न करने के साथ यह कर्तव्य भी है कि वह आदि सषष्टि के प्रथम पीढ़ी के मनुष्यों को ज्ञान व भाषा प्रदान करे। **वही आदि सषष्टि में मनुष्यों को सबसे पहले ज्ञान देता है जिसे वेद कहते हैं।** ईश्वर ने सषष्टि की आदि में यही वेद ज्ञान चार ऋषियों अग्नि, वायु, आदित्य व अंगिरा की आत्माओं में प्रेरणा के द्वारा दिया वा स्थापित किया था। इन ऋषियों ने अन्य मनुष्यों को इसका अध्ययन कराया और उसके बाद यह अध्ययन अद्यावधि होता आ रहा है। आज भी वेद मूल रुप में सुरक्षित हैं। इसकी पुष्टि कोई भी व्यक्ति इनका अध्ययन करके कर सकता है। वेदों में परा व अपरा अर्थात् आध्यात्मिक और सांसारिक सभी प्रकार का यथार्थ ज्ञान उपलब्ध है। वेदों में अन्य धर्म ग्रन्थों की तरह से कहानी किस्से या इतिहास किंचित भी नहीं है। यह विवेचित तथ्य है कि यदि ईश्वर वेदों का ज्ञान न देता तो मनुष्य बिना ईश्वर की सहायता के भाषा की उत्पत्ति नहीं कर सकता था जिससे उसका जीवन निर्वाह न हो सकने के कारण संसार आगे नहीं चल सकता था, आरम्भ में वहीं समाप्त होना निश्चित होता है। ऐसा इसलिए कि मनुष्यों को

# 'ईश्वर व जीवात्मा का यथार्थ उपदेश देने से महर्षि दयानन्द विश्वगुरु हैं'

**–मनमोहन कुमार आर्य, देहरादून।**

यह संसार वैज्ञानिकों के लिए आज भी एक अनबुझी पहेली ही है। आज भी वैज्ञानिक इस सष्टि के स्रष्टा की वास्तविक सत्ता व स्वरुप से अपरिचित हैं। यदि उन्होंने महर्षि दयानन्द सरस्वती की तरह वेदों की शरण ली होती तो वह इस रहस्य को जान सकते थे। आज का संसार दोहरे मापदण्डों वाला संसार है। बिना जाने व समझे वेदों को भी अन्य मतों के धार्मिक ग्रन्थों के समान एक धार्मिक ग्रन्थ मान लिया गया है। इसके पीछे कुछ विदेशियों का अपना स्वार्थ दिखाई देता है जिससे उनके मतों की वास्तविकता समाज के सामने न आ जाये। सच्चाई यह है कि वेद अन्य मत–मतान्तरों की तरह, रूढ़ अर्थ में प्रयोग धर्म, की धार्मिक पुस्तक नहीं है अपितु यह सब सत्य ज्ञान व विद्या की पुस्तक हैं। वेद आज भी अपने मूल स्वरुप में विद्यमान हैं। वेदों की उत्पत्ति सष्टि के आरम्भ में इस सष्टि के रचयिता सर्वव्यापक व सर्वान्तर्यामी परमेश्वर के द्वारा हुई थी। उन्होंने सष्टि और मनुष्य के कर्तव्यों आदि का विस्तष्त ज्ञान आदि सष्टि में वेदों के माध्यम से चार ऋषियों की हष्दय गुहा में अन्तः प्रेरणा द्वारा दिया था। वेदों का ज्ञान मन्त्रों के रूप में दिया गया है जो कि संस्कष्त में है। इन वेद मन्त्रों के अध्ययन से ही संस्कष्त भाषा की उत्पत्ति हुई है। पहले सष्टि की आदि में ईश्वर ने चार ऋषियों को वेदों का ज्ञान दिया। फिर इन ऋषियों ने अन्य लोगों में वेदों का प्रचार किया। वेद ज्ञान दिये जाने से पूर्व किसी भाषा का अस्तित्व नहीं था। यह वेद ज्ञान व वेद मन्त्र ही भाषा के प्रथम आधार व संस्कष्त भाषा के मूल स्रोत हैं। सष्टि के आरम्भ के अग्नि, वायु, आदित्य, अंगिरा व ब्रह्मा आदि ऋषि ईश्वर के स्वरूप के साक्षात्कर्ता थे जिन्हें वेदों के सत्य अर्थों का यथार्थ ज्ञान था और उन्होंने इनका प्रचार कर संसार से अज्ञान व सभी भ्रान्तियों को दूर किया। महाभारतकाल तक यह व्यवस्था सुचारु रूप से चलती रही। महाभारत का युद्ध होने के बाद अध्ययन अध्यापन में बाधा उत्पन्न हुई। वेद मन्त्रों के अर्थ जानने की योग्यता संसार के लोगों में न रही, इस कारण वेदों के अनेक भ्रान्तिपूर्ण व मिथ्या अर्थ प्रचलित हो गये। इसी कारण संसार में अज्ञान का अन्ध कार फैला और नाना मत–मतान्तर उत्पन्न हुए। समाज के कुछ प्रबुद्ध लोगों ने अपनी–अपनी बुद्धि व योग्यतानुसार शिक्षा का प्रचार किया। प्रायः उनके अनुयायियों ने उन्हें दिव्य मनुष्य या महापुरूष मानकर प्रचारित किया। यह दावा किया गया कि उन मतों की सभी शिक्षायें सत्य व यथार्थ हैं, जबकि ऐसा नहीं था। सभी मतों में सत्य व असत्य का मिश्रण है जिसका दिग्दर्शन **महर्षि दयानन्द सरस्वती (1825–1883)** ने अपने ग्रन्थों मुख्यतः सत्यार्थ प्रकाश के अन्तिम 4 अध्यायों में कराया है।

महर्षि दयानन्द के समय में सभी मत मतान्तरों में ईश्वर, जीवात्मा व प्रकषति के स्वरुप को लेकर भ्रम की स्थिति थी। उन्होंने भ्रम निवारण करते हुए ईश्वर, जीवात्मा व प्रकषति, इन तीन सत्ताओं के त्रैतवाद का सिद्धान्त संसार के सम्मुख रखा। ईश्वर सहित तीनों पदार्थों का सत्यस्वरूप सामने रखते हुए उन्होंने इन तीनों सत्ताओं को अनादि व नित्य बताया। उनका मानना था कि ईश्वर, जीवात्मा व मूल–कारण प्रकषति अनुत्पन्न, अनादि व नित्य है। इस कारण यह तीनों सत्तायें अविनाशी व अमर भी हैं अर्थात् इनका नाश अथवा अभाव कभी नहीं होता। उनके समय में ईश्वर के विषय में बहुत सी मिथ्या मान्तयायें प्रचलित थी जो आज भी प्रचलित ने केवल प्रचलित हैं अपितु इनमें वषद्धि हुई है। स्वामीजी ने उन सभी का खण्डन व आलोचना की और ईश्वर के सत्यस्वरूप का उल्लेख करते हुए कहा कि ईश्वर सच्चिदानन्द–स्वरूप, सर्वज्ञ, निराकार, सर्वशक्तिमान, न्यायकारी, दयालु, अजन्मा, अनन्त, निर्विकार, अनादि, अनुपम, सर्वाधार, सर्वेश्वर, सर्वव्यापक, सर्वान्तर्यामी, अजर, अमर, अभय, नित्य, पवित्र, सष्टि का कर्त्ता–धर्त्ता–हर्त्ता, सब जीवों को कर्मानुसार सत्य न्याय से फलदाता आदि लक्षणयुक्त है। इन लक्षणोवाली सत्ता को ही परमेश्वर मानना और उसी की उपासना करना सबके लिए लाभकारी व श्रेयस्कर है। ईश्वर के इन लक्षणों से अवतारवाद व मूर्तिपूजा सहित इनके विपरीत ईश्वर विषयक सभी मान्यताओं का खण्डन हो जाता है। ईश्वर की **उपासना का सर्वोत्कष्ट ग्रन्थ महर्षि पतंजलि का योग दर्शन है।** उसका अध्ययन कर ईश्वर का साक्षात्कार किया जा सकता है। महर्षि दयानन्द ने अपने व्यापक वेद और वैदिक साहित्य के अध्ययन व ज्ञान के आधार पर उपासना की सरलतम विधि वैदिक सन्ध्या लिखी है। इसी के आधार पर आज संसार के करोड़ों लोग उपासना करते हैं। इस सन्ध्या की विधि में योगदर्शन की उपासना पद्धति का निचोड़ वा सार प्रस्तुत किया गया है जिसका अभ्यास करके मनुष्य ईश्वर व अपनी आत्मा दोनों

का साक्षात्कार कर सकता है। ईश्वर सहित अन्य सभी विषयों व विद्याओं का अध्ययन करने के लिए मनुष्यों को सत्यार्थ प्रकाश और ऋग्वेदादिभाष्य भूमिका से अध्ययन का आरम्भ कर उपनिषद, दर्शन, मनुस्मषति व वेदों का अध्ययन करना चाहिये जिससे सभी शंकायें व भ्रान्तियां दूर होती हैं। इसके साथ हि साधना के सरल व प्रभावशाली उपायों का ज्ञान होने से मनुष्य जीवन के उद्देश्य व लक्ष्य, ईश्वर का साक्षात्कार, की प्राप्ति होकर जीवन को सफल बनाया जा सकता है।

महर्षि दयानन्द जी ने अपने ग्रन्थों में जीवात्मा के सत्य स्वरुप पर भी प्रकाश डाला है। अपने लघु ग्रन्थ **'स्वमन्तव्यामन्तव्य प्रकाश'** में **'जीव'** विषयक अपनी मान्यता लिखते हुए वह बताते हैं कि जीवात्मा इच्छा, द्वेष, सुख, दुःख, ज्ञानादि गुणयुक्त, अल्पज्ञ, नित्य व चेतन सत्ता है। नित्य का अर्थ है कि यह जीव हमेशा से है और हमेशा रहेगा अर्थात् यह अनुत्पन्न और अविनाशी सत्ता है। जीवात्मा को अपने पूर्व जन्मों के कर्मानुसार जीवन व योनि मिलती है जिसमें वह अपने प्रारब्ध के अनुसार फल भोग कर व नये कर्मों को करके मष्त्यु को प्राप्त होती है और मष्त्यु के पश्चात प्रारब्ध के अनुसार पुनः नया जन्म धारण करती है। जन्म–मरण का यह चक्र अनादि काल से चला आ रहा है और इसी प्रकार सदा चलता रहेगा जब तक कि वेदानुसार सद्कर्मों को करके जीवात्मा की मुक्ति न हो जाये। मनुष्य यदि अच्छे कर्म करता है तो उसकी उन्नति होती है जिससे वह मष्त्यु के बाद श्रेष्ठ उन्नत योनि व अवस्थाओं में जन्म ग्रहण करता है और यदि उसके अच्छे कर्म कम व बुरे कर्म अधिक होते हैं तो वह अवनति को प्राप्त होकर निम्न योनियों में जन्म ग्रहण करता है जहां उसे अपने बुरे कर्मों के फलों को भोगना होता है। महर्षि दयानन्द के यह विचार भी अत्यन्त महत्वपूर्ण हैं कि जीव और ईश्वर स्वरूप और वैधर्म्य से भिन्न और व्याप्य–व्यापक और साधर्म्य से अभिन्न हैं। अर्थात् जैसे आकाश से मूर्तिमान द्रव्य कभी भिन्न न था, न है, न होगा और न कभी एक था, न है और न होगा, इसी प्रकार परमेश्वर और जीव का व्याप्य–व्यापक, उपास्य–उपासक और पिता–पुत्र आदि सम्बन्ध है।

कारण व कार्य प्रकषति जड़ है। कारण प्रकषति अनुत्पन्न तथा त्रिगुणात्मक अर्थात् सत्व, रज व तमोगुण वाली है। यही परमाणु व अणुरूप होकर स्वरूपाकार से बहुत प्रजारूप हो जाती है अर्थात् यह प्रकषति परिणामिनी होने से अवस्थान्तर अर्थात् परिवर्तनों को प्राप्त होकर नाना स्वरूप व आकारवाली हो जाती है। पषथिवी, चन्द्र, ग्रह–उपग्रह, सूर्य, नक्षत्र आदि सभी इस त्रिगुणात्मक प्रकषति के विकार वा कार्य हैं। इसको विस्तार से जानने के लिए सांख्य दर्शन सहित वेदों के नासदीय सूक्त आदि का अध्ययन करना चाहिये। यह भी जानने योग्य है कि यह सषष्टि प्रवाह से अनादि है अर्थात् इस प्रकषति से सषष्टि का निर्माण होता है, सषष्टि निर्धारित अवधि तक बनी रहती है, फिर प्रलय होती है और प्रलय में यह पुनः अपने मूल स्वरूप में आ जाती है। प्रलयकाल समाप्त होने पर ईश्वर सषष्टि की रचना कर इसे पुनः उत्पन्न करता है व चलाता है तथा यथासमय प्रलय करता है। इस प्रकार से सषष्टि की उत्पत्ति व प्रलय का कम अनादि काल से चला आ रहा है और भविष्य में भी चलता रहेगा।

महर्षि दयानन्द ने न केवल तीन अनादि पदार्थ ईश्वर, जीव व प्रकषति के सत्य सिद्धान्त **'त्रैतवाद'** व इनके स्वरूप का ही प्रचार किया अपितु वेदों का पुनरुद्धार भी किया। वेद ही मानव मात्र का सबसे बड़ा धन व पूंजी है। वेद से ही कर्तव्य–अकर्तव्य का बोध होता है जिसे **'धर्माधर्म'** कहते हैं। इस धर्माधर्म से ही मनुष्य को बन्ध व मुक्ति होती है। महर्षि दयानन्द के सम्पूर्ण कार्यों को जानने के लिए सत्यार्थ प्रकाश, ऋग्वेदादिभाष्य भूमिका, संस्कार विधि सहित उनके समस्त ग्रन्थ, उनके जीवन चरितों और पत्रव्यवहार आदि का अध्ययन करना चाहिये। उन्होंने ईश्वर की सच्ची उपासना के साथ अन्य महायज्ञों देवयज्ञ, पितष्यज्ञ, अतिथियज्ञ एवं बलिवैश्वदेवयज्ञ का भी पुनरुद्धार किया। इसका अवलम्बन कर मनुष्य धर्म, अर्थ, काम व मोक्ष को प्राप्त कर सकता है। इस संक्षिप्त लेख में हम पाठकों को महर्षि दयानन्द को परा विद्या के क्षेत्र में संसार को ईश्वर, जीव व प्रकषति के सत्य व यथार्थ स्वरूप से परिचित कराने व मनुष्यों को धर्म–अर्थ–काम–मोक्ष के मार्ग का ज्ञान कराकर मोक्ष तक पहुंचाने के लिए संसार का सबसे बड़ा हितैषी व पुरोधा मानते हैं। महाभारत काल के बाद अन्य कोई महापुरूष ऐसा नहीं हुआ जिसने मनुष्य को संसार विषयक समस्त "सत्य ज्ञान" से परिचित कराया हो जैसा महर्षि दयानन्द ने कराया है। महर्षि दयानन्द **'न भूतो न भविष्यति'** महापुरूष थे। उनके मनुष्य जीवन की इहलौकिक व पारलौकिक उन्नति में योगदान को स्मरण कर संसार के सभी मनुष्यों को लाभ उठाना चाहिये।

Date of Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month
आर्य जीवन 03-12-2015 Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

ఆర్య జీవన్
హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, D.No. 4-2-15
మహర్షి దయానంద మార్గము సుల్తాన్ బజార్, హైదరాబాద్-95,
Vithal Rao Arya
Arya Pratinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad -95
Phone No. 040-24753827, 66758707, Fax: 040-24557946 Editior:
సంపాదకులు - విఠల్‌రావు ఆర్య ప్రధాన్ సభ

छोटे से छोटा व्यवहार करने के लिए वा चिन्तन व विचार करने के लिए भाषा की आवश्यकता होती है जिसके न होने व फलतः स्वयं व परस्पर व्यवहार न होने से जीना सम्भव नहीं होता। पशुओं की बात और है, उन्हें ईश्वर ने अपने सभी काम करने के लिए आवश्यकता के अनुरुप ज्ञान दिया है जिससे वह अपने सभी कार्य सुगमतापूर्वक करते हैं। मनुष्य इस स्वभाविक ज्ञान की दर्षिट से पशुओं से काफी पीछे है।

जीवन उन्नति का चौथा नियम है कि **'सत्य के ग्रहण करने और असत्य के छोड़ने में सर्वदा उद्यत रहना चाहिये।'** पांचवा नियम है कि **'सब काम धर्मानुसार, अर्थात् सत्य और असत्य का विचार करके करने चाहिये।'** छठा नियम है कि **'संसार का उपकार करना मनुष्य व समाज का मुख्य उद्देश्य है, अर्थात् शारीरिक, आत्मिक और सामाजिक उन्नति करना।'** सातवां नियम है कि **'सबसे प्रीति–पूर्वक, धर्मानुसार, यथायोग्य वर्तना चाहिये।'** आठवां नियम है कि **'अविद्या का नाश और विद्या की वृद्धि करनी चाहिये।'** यह सभी नियम निर्विवाद हैं और अत्यन्त सरल भी हैं। अतः इस पर कुछ कहने की आवश्यकता नहीं है। हां, उनका पालन करने से उन्नति और पालन न करने से जीवन की अवनति होना सुनिश्चित है, इसकी कल्पना की जा सकती है। इतना कहना उचित होगा कि अविद्या व अज्ञान का नाश करना भी सभी मनुष्यों का कर्तव्य व धर्म है। यदि ऐसा नहीं करेंगे तो जीवन व समाज में अविद्या में वृद्धि होगीं जो नाना प्रकार की समस्याओं को जन्म देंगी जैसा कि आजकल समाज में देखने को मिल रहा है। अविद्या से उत्पन्न इन सामाजिक बुराईयों में अज्ञान, अन्धविश्वास, कुरीतियां, सामाजिक असमानता, अस्पर्शयता, लोगों को शिक्षा के अधिकार से वंचित करना व आतंकवाद सहित अ हेष्णुता का ढोंग करना आदि भी शामिल हैं। मनुष्य जीवन की सफलता के लिए नवां स्वर्णिम नियम है कि **'प्रत्येक को अपनी ही उन्नति से सन्तुष्ट न रहना चाहिये। किन्तु सब की उन्नति में अपनी उन्नति समझनी चाहिये।'** इस नियम में महत्वपूर्ण व आवश्यक बात यह कही गई है हमें अपनी उन्नति तो करनी ही है परन्तु दूसरों की उन्नति करने पर भी हमें सम्यक् ध्यान देना व पुरुषार्थ करना है। यदि ऐसा नहीं करेंगे तो बहुत से लोग उन्नति से वंचित होकर पिछड़ जायेंगे जो उन्नत व्यक्तियों के लिए ही कष्टदायक होगा। आज समाज में इसका प्रभाव सर्वत्र देखने को मिलता है। चोरी, लूट व भ्रष्टाचार आदि इसी कारण से तो है कि अविद्या का नाश नहीं किया गया और दूसरों की उन्नति की ओर ध्यान नहीं दिया गया है। पाठक इन सभी नियमों पर विचार कर इसके लाभों व न मानने से होने वाली हानियों पर और अधिक विचार कर सकते हैं। अन्तिम दसवां स्वर्णिम नियम है कि **'सब मनुष्यों को सामाजिक सर्व–हितकारी नियम पालने में परतन्त्र रहना चाहिये। और प्रत्येक हितकारी नियम में सब स्वतन्त्र रहें।'** सामाजिक सर्व–हितकारी नियम में चरित्र निर्माण, अनुशासन, स्वच्छ व पवित्र जीवन तथा भ्रष्टाचार मुक्त व्यवहार, सहिष्णुता आदि अनेक बातें आती हैं। इससे न केवल देश व समाज उन्नत होता है अपितु व्यक्तिगत जीवन भी उन्नत होता है। **जिस परिवार, समाज व देश में इन नियमों का व्यवहार किया जायेगा, उसकी कायापलट हो जायेगी और वह परिवार, समाज व देश सुख–शान्ति–समृद्धि–आरोग्यता–प्रसन्नता–उल्लास से युक्त होकर स्वर्ग व मुक्ति का अधिकारी होगा।**

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor*: VithalRao Arya ● acharyavithal@gmail.com

సంపాదకులు : విఠల్‌రావు ఆర్య, ప్రధాన్, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95. Ph: 24753827, Email : acharyavithal@gmail.com
संपादकः श्री विट्ठल राव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कडपल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-९५.